Registered No. HSE/49.

[Price : Rs.**1-00** Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 10] AMARAVATI, TUESDAY, MARCH 28, 2017.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 28th March, 2017.

L. A. BILL No. **10** of 2017

### A BILL FURTHER TO AMEND THE DENTIST ACT, 1948 IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-eighth year of the Republic of India as follows :-

**1.** (1) This Act may be called the Dentist (Andhra Pradesh Amendment) Act, 2017. Short title and Commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

**2.** In the Dentist Act, 1948, in section 27, for sub-section (1), the following shall be substituted, namely :- Amendment of section 27. Central Act 16 of 1948.

"(1). Subject to the provisions of this section, an elected or nominated member shall hold office for a term of five (5) years from the date of his election or nomination :".

## STATEMENT OF OBJECTS AND REASONS

According to section 27 (1) of the Dentist Act, 1948 (Central Act No. 16 of 1948), subject to the provisions of this section, an elected or nominated member shall hold office for a term of five years from the date of his election or nomination or until his successor has been duly elected or nominated, whichever is longer.

Taking undue advantage of the above provision of section 27 (1) of the said Act, the elected and nominated members are continuing for long years.

Now, therefore, the Government have decided to amend the section 27(1) of the Dentist Act, 1948 suitably in its application to the State of Andhra Pradesh.

This Bill seeks to give effect to the above decision.

**Dr. KAMINENI SRINIVAS**
MINISTER FOR HEALTH, MEDICAL EDUCATION &
FAMILY WELFARE .

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act. All such notification issued, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matters of procedure.

**Dr. KAMINENI SRINIVAS**
MINISTER FOR HEALTH, MEDICAL EDUCATION &
FAMILY WELFARE.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017 after it is passed by both the Houses of the State Legislature, may be reserved by the Governor for consideration and assent of the President under article 254 (2) of the Constitution of India.

**Dr. KAMINENI SRINIVAS**
MINISTER FOR HEALTH, MEDICAL EDUCATION &
FAMILY WELFARE.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2017, మార్చి 28వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2017 లోని 10వ శాసనసభ బిల్లు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపచేయుటలో దంత వైద్యుల చట్టము, 1948ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఎనిమిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి, ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

**1.** (1) ఈ చట్టమును దంత వైద్యుల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2017 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోకి వచ్చును.

**2.** దంత వైద్యుల చట్టము, 1948 యొక్క 27 పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా :- 27వ పరిచ్ఛేదమునకు సవరణ. 1948లోని 16వ కేంద్ర చట్టము.

"(1) ఈ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, ఎన్నుకొనబడిన లేదా నామనిర్దేశము చేయబడిన సభ్యుడు, అతని ఎన్నిక లేదా నామనిర్దేశపు తేదీ నుండి ఐదు (5) సంవత్సరముల కాలావధి పాటు పదవిని కలిగి ఉండవలెను :".

## ఉద్దేశాలు - కారణాలు

దంత వైద్యుల చట్టము, 1948 (1948లో 16వ కేంద్ర చట్టము) యొక్క 27(1) పరిచ్ఛేదమునననుసరించి, ఈ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, ఎన్నుకొనబడిన లేదా నామ నిర్దేశము చేయబడిన సభ్యుడు సదరు తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధి పాటు లేదా అతని ఉత్తరదాయి తగు రీతిగా ఎన్నుకొనబడునంత వరకు లేదా నామ నిర్దేశము చేయబడునంత వరకు, వీటిలో ఏది తరువాత అయితే అంతవరకు పదవిని కలిగి ఉండవలెను.

సదరు చట్టము యొక్క పై 27(1)వ పరిచ్ఛేదపు నిబంధన యొక్క అనుచిత ప్రయోజనముతో, ఎన్నుకొనబడిన లేదా నామ నిర్దేశము చేయబడిన సభ్యులు ఎక్కువ సంవత్సరములపాటు పదవులలో కొనసాగడం జరుగుతున్నది.

అందుచేత, ఇప్పుడు ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపచేయుటలో దంతవైద్యుల చట్టము, 1948 యొక్క 27(1)వ పరిచ్ఛేదమును తగు రీతిగా సవరించుటకు నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలు పరచుటకు ఉద్దేశిస్తున్నది .

డా॥ కామినేని శ్రీనివాస్
ఆరోగ్య, వైద్య విద్య మరియు కుటుంబ
సంక్షేమ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ.

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనాలను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది. అట్లు జారీ చేయబడిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినదే. దానిని రాష్ట్ర శాసన మండలి యొక్క ఉభయసదనముల సమక్షంలో ఉంచవలెను. మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది, మరియు ప్రధానముగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినది.

డా॥ కామినేని శ్రీనివాస్
ఆరోగ్య, వైద్య విద్య మరియు కుటుంబ
సంక్షేమ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

దంతవైద్యుల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2017ను రాష్ట్ర శాసనమండలి ఉభయసదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 254(2) వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము గవర్నరు ప్రత్యేకించవలెను.

**డా॥ కామినేని శ్రీనివాస్**
ఆరోగ్య, వైద్య విద్య మరియు కుటుంబ
సంక్షేమ శాఖ మంత్రి.

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

---- X ----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.